ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ  వార్తా విభాగం

ప్రాంతీయ  వార్తలు

01.05.2024 సమయం 13.10 గంటలు

**ముఖ్యాంశాలు**

1. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు.
2. కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
3. ఈ నెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి రాష్ట్రంలో దాదాపు రెండు లక్షలమంది పోలింగ్ సిబ్బంది, 80 వేలమంది పోలీసులు విధులు నిర్వహిస్తారని ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్ తెలిపారు.
4. రాష్ట్రంలో మరో ఐదు రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పులు కొనసాగుతాయని  వాతావరణ కేంద్రం పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక చేసింది.

**కార్మిక దినోత్సవం - పొన్నం**

ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. మేడే సందర్భంగా అన్నిజిల్లాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, కార్మిక సంఘాల నేతలు, కార్మికులు మేడే జెండాలను ఆవిష్కరించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసి డ్రైవర్లకు, సిబ్బందికి , కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో శ్రామిక లోకమే అసలైన పునాది అని మంత్రి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. కాగా మేడే వేడుకలు సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

(పీటీసీ, కరీంనగర్/ పీటీసీ, రాజన్న సిరిసిల్ల)

**మేడే-సింగరేణి**

మంచిర్యాల జిల్లాలో ఈ రోజు మే డేను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. సింగరేణి వ్యాప్తంగా 138వ మే డే సందర్భంగా శ్రీరాంపూర్, మందమర్రి, బెల్లంపల్లి డివిజన్ లలో సింగరేణి కార్మికులు గనుల వద్ద అరుణ జెండాలు ఎగుర వేసి సింగరేణి కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులను క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం కార్మికులకు 26 వేల రూపాయల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

(పిటిసి, మంచిర్యాల)

**కరీంనగర్ –మేడే**

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక జండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కరీంనగర్ బి.ఆర్.ఎస్.

పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

(పిటిసి, కరీంనగర్)

**ఆసిఫాబాద్ జిల్లా - మేడే వేడుకలు**

కార్మికుల ఆకాంక్షలకు ప్రతీక అయిన మేడే వేడుకలు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు, ఏఐటీయూసీ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ లాంటి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.

(ఆసిఫాబాద్ జిల్లా పిటిసి)

మేడే భవననిర్మాణం

ఈరోజు ప్రపంచ కార్మికుల దినోత్సవం – మేడే – సందర్భంగా జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం కార్యక్రమం వనస్థలిపురం కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి లక్ష్మయ్య జాతీయ భవన నిర్మాణ ఛైర్మన్, భవన నిర్మాణం జాతీయ సెక్రటరీ జనరల్ బి.అనంతయ్య హైదరాబాద్ మహా నగరం ముఖ్య యూనియన్ నాయకులు హాజరయ్యారు. మే డే ప్రాముఖ్యతను గురించి ఛైర్మన్, సంఘ నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

పి.ఎన్

CEO

రాష్ట్రంలో లోక సభ ఎన్నికల్లో లక్షా 5 వేల బ్యాలట్ యూనిట్లు అవసరం పడతాయని ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్ చెప్పారు. ఈ రోజు హైదరాబాద్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవసరమైన అదనపు బ్యాలట్ యూనిట్లను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సాధారణ పరిశీలకుల అధ్వర్యంలో రాండమైజేషన్ జరుగుతున్నట్లు చెప్పారు. ఈ నెల 6 కల్లా EVMs కమిషనింగ్ పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మూడు బ్యాలట్ యూనిట్లు 7 నియోజకవర్గాలు, రెండు యూనిట్లు

9 నియోజకవర్గంలో వినియోగించాల్సి వస్తుందని తెలిపారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ఇప్పటికే 25 శాతం పూర్తయిందని వికాస్ రాజ్ వెల్లడించారు.

MSL

**అమిత్ షా-రోడ్ షో**

లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ సీనియర్ నాయకుడు, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు హైదరాబాద్ లో పర్యటిస్తారు. హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి మాదవీలతకు మద్దతుగా ఈ సాయంత్రం రోడ్ షోలో పాల్గొంటారు. లాల్ దర్వాజ మహంకాళీ అమ్మవారి ఆలయం నుంచి శాలిబండ సుధా టాకీస్ వరకు ఈ రోడ్ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా పోలీసులు భారీ భద్రతా చర్యలు చేపట్టారు.

**మహబూబాబాద్-కేసీఆర్ రోడ్ షో**

మహబూబాబాద్ లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు మద్దతుగా ఈ రోజు మహబూబాబాద్ జిల్లాలో ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర రావు బస్సు యాత్ర, రోడ్ షో నిర్వహించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నుంచి బస్సులో ఇల్లందు, బయ్యారం మీదుగా మహబూబాబాద్ జిల్లాకు చేరుకోనున్నారు.

(మహబూబాబాద్ జిల్లా, పి.టి.సి.)

**కేసీఆర్-కొత్త గూడెం**

కాగా, అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో ఒక్క దానిని కూడా సక్రమంగా అమలు చేయలేదని బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావు విమర్శించారు. నిన్న రాత్రి భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో రోడ్ షోలో పాల్గొన్న ఆయన రానున్న ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా ప్రజలను కోరారు. తమ ప్రభుత్వం హయాంలో జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని చెప్పారు.

(పీటీసీ, భద్రాద్రి కొత్తగూడెం)

**వరంగల్ -లోక్ సభ ఏర్పాట్లు**

వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇంటివద్ద ఓటింగ్ ఏర్పాట్లపైన అధికారులు దృష్టి సారించారు. నియోజకవర్గ పరిధిలో 85 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు తమ ఓటును ఇంటి నుండి వినియోగించుకోవడానికి ఫామ్ 12డీ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. 85 సంవత్సరాలు పైబడ్డ ఓటర్లు ఒక వెయ్యి 10 మంది, 796 మంది దివ్యాంగ ఓటర్లు ఈ నెల 3 నుంచి 8వ తేదీ వరకు ఇంటివద్దే ఓటు వేసేలా బృందాలను నియమించినట్లు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి పీ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు.

(వరంగల్ జిల్లా పి టి సి )

**నాగర్ కర్నూల్ - అర్ ఎస్ ప్రవీణ్ కుమార్**

సమాజ అభివృద్దే ద్యేయంగా రాజకీయాలలోకి వచ్చానని, తనకు ఎంపీ గా అవకాశం కల్పిస్తే నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గాన్ని అభివ్రుద్ధి చేస్తానని బీఅర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ రోజు వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రవీణ్ కుమార్ నియోజకవర్గం ఇంచార్జి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో కలిసి ఏకో పార్క్ లో మార్నింగ్ వాక్ చేసారు. ప్రజలు, వాకింగ్ క్లబ్ సభ్యులతో ప్రచారం నిర్వహించారు.

(పిటిసి, వనపర్తి జిల్లా)

**వాతావరణం**

రాష్ట్రంలో అధిక ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత కొనసాగుతోంది. మరో ఐదు రోజుల పాటు ఇలాంటి పరిస్థితే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. రేపు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

(డెస్క్)

**నిర్మల్-ఎస్పీ**

పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణం స్పదించి, వారికి సహాయం చేయాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అధికారులకు సూచించారు. ఈ రోజు నర్సాపూర్ (జీ) పోలీస్ స్టేషన్ ను ఎస్పీ తనిఖీ చేశారు. సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలపై, సిసి కెమెరాలు ఏర్పాటు పై గ్రామాల్లో అవగహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

(పిటిసి నిర్మల్ జిల్లా)

**HCU-పీజీ నోటిఫికేషన్**

వివిధ పీజీ ప్రోగ్రాముల్లో ప్రవేశాల కోసం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఈ రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. సీయూఈటీ(పీజీ)-2024 ర్యాంక్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని వెల్లడించింది. ప్రవేశాల కోసం ఆన్ లైన్ దరఖాస్తు చేసుకునేందుకు మే 15 వరకు గడువు ఇచ్చింది. ఎంపీఏ డ్యాన్స్, ఎంపీఏ మ్యూజిక్, ఎంఎఫ్ఏ, ఎంవీఏ పెయిటింగ్, ప్రింట్ మేకింగ్, ఎంఏ కమ్యూనికేషన్, ఎంబీఏ హెల్త్, హాస్పిటల్ మేనేజ్మెంట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కోరే అభ్యర్థులు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది.

(పీఎన్)

**సిరిసిల్ల-వేసవి శిక్షణ శిబిరాలు**

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమేనని క్రీడలతో చిన్నారుల్లో మానసిక ఉల్లాసం కలుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని ఈ రోజు ఎస్పీ ప్రారంభించారు. శిక్షణ శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**ఖమ్మం-ఎన్నికలు**

ఎన్నికల విధులు సమర్థంగా నిర్వహించాలని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు సంజయ్ జి. కోల్టే, కలెక్టర్ గౌతమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఖమ్మంలో పీఓలు, ఏపీఓలు, ఓపీఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఈవీఎంలు, వీవీప్యాట్ల పనితీరు, వాటి అమరిక తదితర అంశాలను పరిశీలించారు.

(PTC, khammam)